


'ఓడిపోయాను. జీవితంలో చిత్తుగా ఓడిపోయాను. మరి తేరుకోలేనంత చిత్తుగా ఓడిపోయాను.'—అని సోలో పాడుకోవలసిన పొరోపుల్‌స్టేట్‌లో పడ్డాడు అనంత్.

అనంత్ అంటే అషామాషీ కాదు.

ఆంధ్రా యూనివర్సిటీలో ఆనర్స్ స్టూడెంట్ అనంత్.

ఆనర్స్ అతనికి క్వాలిఫికేషను కాదు, నిజానికి ఆనర్స్‌కే అతను క్వాలిఫికేషన్. అలా అని నేనడంకాదు—ఆంధ్రా యూనివర్సిటీ ఆనర్స్ క్లాసే అంటుంది. పైక్లాసుల వాళ్ళుకూడా అంటూనే ఉంటారు.

అనంత్ అందంగా ఉంటాడని టూకీగా అనేస్తే—అది అనంత్‌ని చిన్న బుచ్చడం ఔతుంది.

అందం అనంత్‌లా ఉండవచ్చునంటే—కొంత సబబుగా ఉంటుంది. అతను ఆనర్స్‌లో అడుగుపెట్టాక—అమ్మాయిలకు అనుమానం వచ్చింది—కొంపదీసి అందమనేది మొగవాళ్ళ సొత్తేమో అని. అంత అందమైనవాడు అనంత్.

అంత అందమైన అనంత్—ఓడిపోవడమేమిటి ?

అందులోనూ ఆఫ్టరాల్ అనూరాధ ముందు !

అందమైన వాళ్ళెవరూ ఓడిపోరు. అందానికదో శక్తి ఉంది. అందుకే ఎలక్షన్లప్పుడు—'అనంత్...మీరు పోటీ చేశారంటే యునానిమస్‌గా ఎలక్టవడం ఖాయం.' అన్నారు చాలామంది స్టూడెంట్లు. అయినా అనంత్ పోటీ చెయ్యలేదు—ఎందరి ఆశలనో ఎందుకు త్రెంచివేయడం అని.

యూనివర్సిటీలో అనంత్ అభిమాన సంఘం ఒకటి వెలిసిందని విద్యార్థి జన శ్రుతం. ఎటొచ్చీ రైవల్ అభిమాన సంఘం లేకపోవడాన యీ విషయం అంత పాప్యులర్ కాలేదు.

అనంత్ అందాన్ని అంగీకరించింది అమ్మాయిలే అయితే అదొకతీరు. అబ్బాయిలు కూడా అతన్నే ఏకగ్రీవంగా మిస్టర్ యూనివర్సిటీ అని మనసారా అంగీకరించారంటే—అతనెంత అందమైనవాడో ఆలోచించుకోవలసిన విషయం.

అతను యూనివర్సిటీలో అడుగు పెట్టాక—అమ్మాయిలూ అబ్బాయిలూ రూమ గదులలోనూ, హృదయ కవాటాలలోనూ సినీ హీరోల ఫోటోలు తీసేసి—అనంత్ ఫోటోని ప్రతిష్ఠించుకున్నారంటే అట్టే అబద్ధం కాబోదు.

'మీరు ఆఖరికి గర్ల్స్ రిప్రజెంటేటివ్‌గా నిలబడ్డా లేడీస్ మిమ్మల్నే ఎన్నుకుంటా' రనేసింది అమాయకపు అమ్మాయి అరుణ.

'ప్రెట్టీ, ప్రెట్టీ అనంత్' అని అతని గురించి హాస్టల్లో పాటలుకూడా పాడుకునేవారట.

ఏతావతు—అనంత్‌కి తన [illegible] ఎంత గొప్పదో తెలిసి వచ్చింది.

# ప్రేమా పెసరట్టూ

యులు—అబలలూ, సబలలూ, అందమైన వారూ, అందంగా కనిపించేవారూ, తెలివైనవారూ; తెలివిలేనివారూ—అందరూ తనకోసం—తన కంపెనీకోసం కొట్టుకు పోతూంటారని స్నేహితులనోట విన్నాడు. వాళ్ల కలలలోకి తాను వెళ్లి వస్తూంటా డని—విన్నాడు.

'వేయేల అనంత్...నువ్వు రమ్మంటే—యూనివర్సిటీకి సలాం కొట్టేసి నీతో కలసి జీవితంలోకి ఉరికేద్దామని ప్రతి అమ్మాయీ ఉరకలువేస్తూందంటే నమ్ము' అని కూడా అనేశాడో అబ్బాయి.

అబ్బాయిలలో అనంత్‌లా, అమ్మాయిలలో అపర్ణకూడా అంత అందమైనదానిగా చలామణి ఔతూంది ఆంధ్రా యూనివర్సిటీలో. ఆ అమ్మాయికి అందంకంటె గర్వం ఎక్కువ అని తోటి అమ్మాయిలలో కొందరంటూంటారు. అనంత్‌తో ఆమె వారాని కారుసార్లు కాఫీ తాగుతుంది. రెండుసార్లు టెన్నిస్ ఆడుతుంది. వోసారి అతని సరసన నాటకంలో నాయికైంది. కనుక ఆమె గర్వపడటంలో అపరాధమేమీ లేదని అనేవారు లేకపోలేదు.

యూనివర్సిటీ ఆశించిందేమిటంటే—అనంత్ అపర్ణలు ఆనర్స్ పూర్తి కాకుండానే సహజీవన సౌభాగ్యపథం పట్టేస్తారని.

యూనివర్సిటీలో ప్రొఫెసర్లు చదువు చెప్తారు అప్పుడప్పుడు.

విద్యార్థులు నేర్చుకునేది మాత్రం—ప్రేమించడం, కథలు వ్రాయడం, నాటకాలాడటం వగైరాలు. కనుకనే—

ఒంటరిగా యిన్ గేటులో ప్రవేశించిన అబ్బాయి—జంటగా ఔట్‌గేటులోంచి వచ్చి వాళ్ళ పెద్దల ఆశల్నీ, నమ్మకాలనీ (కట్నాలు గట్రా...) చిత్తు చేస్తూంటాడు.

లేదా — స్ఫటికంలా అడుగుపెట్టిన అబ్బాయి — తిరిగి వచ్చేసరికి దేవదాసు పాత్రలో స్థిరపడి పోతాడు.

చదువు మాట మరచిపోయి—చీట్లాటలో వస్తాకెక్కుతాడు.

లేదా— కథలు రాసుకుంటూ అదే జీవిత మనుకుంటూ బయటపడతాడు.

తప్పు—వారిది కాదు.

యూనివర్సిటీలో— కథ వ్రాయడం, నాటకాలాడటం, పేకముక్కలు తిరగెయ్యడం, చిదానందం పొందడం (ప్రొహిబిషనుండే రోజుల్లో కూడా స్టూడెంట్ల హాస్టళ్లో బుడ్లు దొరుకుతూండేవిట గెస్టులకి) యివన్నీ కాలేజిండస్ట్రీస్‌గా దినదినాభివృద్ధి చెందుతున్నాయి.

ఆ వాతావరణం అటువంటిది.

అక్కడ—మొలక మానౌతుంది.

అబ్బాయి— అతనౌతాడు.

అమ్మాయి—ఆమె ఔతుంది.

ప్రేమ—పెళ్లి ఔతుంది.

సముద్రంనుంచి వచ్చే చల్లనిగాలి విశేషం అది.

కొండమీద అందంగా ఉండే ఆ స్థల మహత్యం అది.

ఇళ్లదగ్గరనుంచి వచ్చే మనియార్డర్ల మహిమ అది.

అనంత్—మందు పుచ్చుకోడు ... పేకాటాడడు...కథలు రాయడు...కనుక—అతని స్నేహంకోసం అమ్మాయిలు ప్రయత్నిస్తూంటారనేదికూడా చిన్న నిజం. పైన చెప్పినవన్నీ డిస్‌క్వాలిఫికేషన్సని కాదు ఎంతమాత్రమూ. పై తరహాల మనుషులకి ప్రేమించడానికి టైముండదని—అమ్మాయిల అభిప్రాయం. కనుక వాళ్లు అటువంటి అబ్బాయిలజోలికి పోరు(ట) సాధారణంగా.

యూనివర్సిటీలో ఆనర్స్ చదువుతున్నా అనంత్ మంచి అబ్బాయి—అని వాళ్లనాన్నకు కూడా నమ్మకమే.

(ప్రేమ కథలో ఫాదరేమిటి—పానకంలో పుడకలా అని విసుక్కోకు పాఠకమహాశయా... ఈ కథ తిరగబడాలంటే ఫాదరూ మదరూ అత్యవసరం.)

వోరోజు అనంత్ నాన్నారు తిన్నగా నాగార్జున హాస్టల్‌లో రూము నంబరు నాలుగు — కివచ్చేశారు—ఇన్ గేటులోంచి — వయా షష్టిపూర్తి మహల్. షష్టిపూర్తి మహల్ దాటుతూంటే ఆయన కనిపించింది—తను నాలుగేళ్ల క్రితం షష్టిపూర్తి చేసుకుని ఉండవలసింది మరచిపోయానని.

రిజిస్ట్రారాఫీసు చూడగానే భయమేసింది—యూనివర్సిటీలో జరిగే రిజిస్ట్రీ మారేజిలకి కాని ఆఫీసు పెట్టలేదుకదా? అలా అయితే తను యిక్కడికి పనికట్టుకు రావడం అనవసర మైపోతుందని.

'అనంత్ నా కొడుకు...అప్రాచ్యపనులు చేయడు అనుకుంటూ ధైర్యంగా నాగార్జున హాస్టల్‌లో రూమునంబర్ ఫోర్‌లో అడుగు పెట్టాడనంత్ నాన్నారు.

అడుగుపెట్టిన మరుక్షణం — ఆ ముసిలాయన గుండె దడదడలాడింది. ఆ గదిలో—కొట్టొచ్చినట్టు కనపడింది—డబుల్‌కాట్ ఆయన దృష్టికది — లక్ష్మీనారాయణులు జాయింట్‌గా ఎంజాయ్‌చేసే శేషతల్పంలా కనిపించింది.

'ఒక్కడికి— యింత మంచమెందుకురా అనంతూ ?' అంటూ అడిగారాయన మనసు ఉండబట్టక.

'ఇద్దరిది నాన్నారూ...ఈగది యిద్దరికి ...పొదుపు కోసమని ఒక్క మంచం చేయించుకున్నాం నేనూ నా రూమ్మేటూ.'

'జోహో మరి ఆ టేబులుమీద అన్ని అలంకరణ సామగ్రులెందుకురా ?,

'ఇక్కడ అంతా అందంగా నీటుగా ఉంటేతప్ప ప్రొఫెసర్లు పాఠాలు చెప్పరు.'

'పుస్తకాలు కనిపించవేం ?'

'పెద్దచదువుకదూ నాన్నా ... పుస్తకాలు కొని చదవాలంటే ఎవడి ఆస్తిపాస్తులూ చాలవు. అందుకని గ్రంథాలయంలో చదివేసుకుని వచ్చేస్తూంటాం.'

ఇంతలో రూమ్మేటువచ్చి--'సారీ—'అనేసి వెళ్లిపోబోయాడు.

'ఫరవాలేదు రారా ... ఈయన మా నాన్నారు...ఇతను మా రూమ్మేట్' అంటూ పరిచయం చేశాడు అనంత్.

'నమస్కారం సార్...' అన్నాడు రూమ్మేటు— చేతులు జోడించడం మరచిపోయి. యూనివర్సిటీ ప్రాంగణంలో లిప్స్ తప్ప మరేలింబూ కదలదు గ్రీట్ చెయ్యడానికి.

'దీర్ఘాయుష్మాన్ భవ !' అంటూ చేయెత్తి దీవించారు అనంత్‌నాన్నారు.

'మీరేదైనా మాట్లాడుకుంటారేమో... నేనలా వెళ్లొస్తాను...'

'ఫరవాలేదు కూర్చోరా...' అన్నాడనంత్.

రూమ్మేటు కూర్చుండి పోయాడు.

'మళ్లీ నాకు బండి టైమౌతుంది కానీ— నీకోవిషయం చెప్పాలని వచ్చానురా అనంతూ...' అన్నారు అనంత్ నాన్నారు.

'చెప్పండి నాన్నా...'

'ఈ వెళాఖరులోగా మూడు ముహూర్తా

# "నాఽతిచరామి"

అయ్యా, యాజ్ఞవల్క్యా,
కయ్యానికి కాలుదువ్వక
వెయ్యాన్ని కాంక్షించే
నా విన్నపం వింటావా?
నాకలాన్ని కన్నీటిలో ముంచి రాస్తూన్నాను
నాకలాన్ని రక్తాశ్రువులతో నింపి
రాస్తున్నాను,
నాకలాన్ని నరనరాలలో నింపి
రాస్తున్నాను.
నాకలం హలమై మానవ హృదయ
కేదారాంతరాంతరాలను
స్పృశించే రీతిగా వ్రాస్తూన్నాను—
మరి నా విన్నపాన్ని మన్నిస్తావా?
మరి ఈమారణ హోమాన్నిమాన్పిస్తావా?
మనం మనం పొరుగువాళ్ళం
మన సంసారాల లోటుపాటులు
మరొకరి కంటె మనకే బాగా తెలుసు
మన సంసారాలు పచ్చగా వుంటే
మన పసిపాపలు హాయిగా వుంటే
మన ఇళ్ళ ముంగిళ్ళ రంగవల్లులు
కలకలలాడుతూంటే
మనం మన మస్తిష్కాలను
మింటిపైవు సారించి
మన సాటి వారిలో
సగర్వంగా మనగనలుగుతాం.
మనలో మనం పోరాడుకొన్నామా
మనలను మనమే హత్య చేసుకొన్నామా
మన మనుమలూ, మనుమల మనుమలూ
మనలను మాటిమాటికీ శపిస్తూంటారు
మనకష్టల రాక్షసత్వాన్నిమననంచేసుకొంటూ
మన పక్షాల కర్కశత్వాన్ని హననం
చేసుకొంటూ
మన రాక్షసత్వాన్ని విలువగా
ఊహనం చేసుకొంటూ
మన అజ్ఞానానికీ, అహంభావానికీ
మరీ మరీ జాలిపడుతూ

మళ్ళీ ఇటువంటి పొరపాటు
పునరావృతం కారాదని
శపథం తీసుకొంటూ
ముందుకి, మునుముందుకి సాగిపోతారు—
అయ్యా, యాజ్ఞవల్క్యా
ఇది నా సంసారపు గొడవ
నీకెందుకని బుకాయిస్తావా
విధిగా మేం రంగంలోకి
దిగవలసి వస్తుంది.
నాపెళ్ళాన్ని నేను కొట్టుకుంటాను
నీకేం? పో పొమ్మన్నావా
నీపెళ్ళామే నీకు ఎదురుతిరిగే
పరిస్థితులు వస్తాయి
అది నీకూ, నాకూ
ఎవరికీ ఆరోగ్యకరం కాదు—
అవునా—
వెయ్యానికైనా, వియ్యానికైనా
కయ్యానికైనా
తయ్యారుగా వున్నాం,
తరువాత విచారించి లాభం లేదు,
ఇరవై ఐదు సంవత్సరాలుగా
మనం వేరు కాపురాలు చేస్తూన్నాం
మనం తాళికట్టే సమయంలో
మనస్సారా 'నాఽతి చరామి' అని
పెద్దల ముందు బుద్ధిగా వాగ్దానాలు చేశాం
ఈ పవిత్రబంధాన్ని, ఈ పవిత్ర నియమాన్ని
ఏనాటికీ అతిక్రమించమని ప్రతిజ్ఞ పూనాం
అవునా, ఈనాడు జరుగుతూన్న దేమిటి?
శాంతినిలయాలలా ఉండవలసిన మనగృహాలు
స్మశానాలలా తయారైనాయి
శాంతి నివాసాలలా వుండ వలసిన
మన గృహాలు
హింసాకాండలతో కృత్యాలతో
కాలుచేతుల్లతో, కాకాంతో, మూకాంతో
కఠోర ఆక్రందనలతో కన్నుం
కన్నీళ్ళుపొంగుకుంటూపొర్లిపోతున్నాయి

అన్నా, యాజ్ఞయా, వింటూన్నావా
నీ సోదరుల అంతిమఘోషలు?
అన్నా, యాజ్ఞయా, కంటూన్నావా
నీ సోదరీ మణుల అంతిమశ్వాసలు?
లే, నీదీర్ఘసుషుప్తినుంచి మేలుకో—
లే, నీకన్నుల దీర్ఘతమస్సునుంచి తేరుకో—
ఇప్పటికైనా ఈరక్తపాతాన్ని ఆపు,
ఇప్పటికైనా సోదరుడు సోదరిని
దారుణంగా హత్య చేసే
పాశవిక శాసనాన్ని అంతం చేయి
అదిగో! అంతరిక్షంలో ఆవేదనతో
ఆకాంక్షతో వీక్షిస్తూన్నారు ఉన్నిదేశాల
దేవతలూ!
ఆ దేవతల సహనం నన్నగిల్లి
అగ్నికుతారాలు వర్షించక ముందే
ఉన్నదానినిపక్కబెట్టుకోడానికిప్రయత్నించు
కన్న తల్లి కడుపులో కార్చిచ్చు రగల్చకు—
అందరినీ రణరంగంలో దింపి
ఆపైన అగ్నికి చల్లారిన బూడిదను
అపార దుఃఖమనస్కుడవై హతాశుడవై
అవనత శిరుస్కుడవై, అశ్రుకణపూరి
తుడవై
ఏకాకివై, భగ్నహృదయుడవై
సేకరించే పనికి పూనుకోకు!
ఇది కేవలం నీకుటుంబ విషయం
మాత్రమే కాదు——
ఇది సమస్త మానవాళి కుటుంబ విషయం
ఈవిషయం శాంతియుతంగా
పరిష్కరింప బడాలి,
ఈ విషయం అతి సత్వరంగా
పరిష్కరింప బడాలి,
బాంగ్లాదేశ్‌లో అమాయకుల
ప్రాణాలను హరించే
దొంగల దారుణ కృత్యాలకు
చరమగీతం ఆలపింపబడాలి!

—పి. ఎస్. గోపాల్

ఉన్నాయి. నువ్వు పెళ్ళిచేసుకోవాలి. అప్పుడు. మీ అమ్మ ఆరోగ్యంకోసమేనా నువ్వు వెంటనే పెళ్లి చేసుకోవాలిరా...'

'నాన్నా!'

'ఉన్నవిషయం చెప్పాను. మీ అమ్మ కెందుకో అపనమ్మకం—నీ పెళ్లి చూడ కుండా కన్ను మూసేస్తుందేమో అని... మరి...నీయిష్టం'.

'సరేనాన్నా...' అనేశాడు అప్పటినుంచి

## ప్రేమా పెసరట్టూ

తీలా.

'తిల్లని వింటుకోడం అంతా నీ యిష్టం ప్రకారమే. ఆవిషయంలో మా పత్తిడేమీ ఉండదు. ఒకవేళ నీ స్నేహితులలో...' అంటూ ఆగిపోయారు అనంత్ నాన్నారు.


'అనంత్ నాన్నారూ—మీరు పాక్షాత్తూ మంచి నాన్నారు. అందరికీ మీలాటి నాన్నా

లుంటే ఈ ప్రపంచంలో ప్రేమ హాయిగా వి ఆ సి ల్లు తుం ది. మీరు—ఆదర్శపు నాన్నారు...' అని అరిచేబోయాడు అనంత్ రూమ్మేటు. ఆయన అదే సమయానికి లేచి—

'నో వారం రోజులలో ఏ విషయమూ వ్రాయి. అ వ స ర మై తే నేను మళ్లీ వస్తాను—' అనేసి వెళ్ళిపోయారు అనంత్ నాన్నారు. అనంత్‌కి—ఆదర్శపు నాన్నారూన్న

# చిన్నపిల్లల ఫ్రాక్


ఇంక వేసవికాలం వచ్చేసింది. ఈరోజుల్లో టెరిలిన్‌లూ, సిల్కులూ కడితే చిన్న పిల్లలకు చాలా చిరాగ్గా వుంటుంది. ఈ రోజుల్లో అందమైన కాటన్ చెక్సూ, చారలూ, సాదాగా వున్నవి చిన్నో దొరుకుతున్నాయి. చిన్న చిన్న మోటిఫ్‌లు వేసి స్ట్రైట్ ఫ్రాకులు కుడితే పిల్లలకు హాయిగా వుంటుంది. సింపుల్‌గానూ హాయిగానూ వున్న ఈ నూటు కుట్టడానికి 1 మీటరు బట్ట చాలును. ఫ్రాక్ మధ్యలో ఏవిధంగా డిజైను వెయ్యదల్చుకుంటే ఆ రకమైనది వెయ్యవచ్చును. కొలతల ప్రకారం ఫ్రాకు కట్ చేసేక, కొంత పీస్‌ని క్రాస్‌గా కట్ చేసుకోవాలి. ఈ క్రాసు ముక్కలతో ఫ్రాక్ చేతులూ, మెడకి








సన్నగ పైపింగ్ వేసుకోవాలి. లాగుకి కూడ కట్‌చేసిన భాగం మడిచి కుట్టెయ్యకుండా సన్నగా పైపింగువేసి కుట్టాలి. ఓపెన్ వెనకి వుంచి, కుడివైపున వున్న పీస్‌కి కాజాలు, ఎడమవైపు బటన్సు కుట్టాలి.

—డి. లీల








---

రోచ్ అని అసహనం చాటడానికి డైనింగ్ హాల్సులోకి పరుగెత్తాడు అనంత్ రూమ్మేటు.

*　　　*　　　*

'అనురాధా...అనూరాధా...'

'వోయ్...వోయ్...' సవినయంగా పలికింది అనూరాధ.

అబ్బాయి పిలవగానే కంయ్యిమంటానికి ఆమేమీ కాలేజి అమ్మాయికాదు. యూనివర్సిటీలో చదువుతున్న అమ్మాయి. మానర్స్ తెలిసిన అనర్స్ అమ్మాయి.

'సాయంత్రం వోసారి అలా లైబ్రెరీకి వస్తారూ?'

'రాలేను. సాయంత్రం యింటికిపోవాలి' అంది అనూరాధ అమ్మ వాగ్దానం చేసిన పెసరట్లను తలుచుకుంటూ.

'ప్లీస్...ఒక్కసారి...మీతో చాలా ముఖ్యమైన విషయం మాట్లాడాలి...'

'అదేదో యిక్కడే మాట్లాడరాదూ?'

'ఇక్కడా! వాతావరణం సరిగ్గా లేదు.'

'డోన్ట్‌మైండ్. అలా ఆ చెట్లకిందకి వదండి. చల్లగా ఉంటుంది—' లాకాలేజీకి వెళ్లేదారిలో చాలా చెట్లున్నాయి. వాటి దిగువ ఎన్నో నీడలున్నాయి. ఆ నీడలు—ఎండలో చల్లగా ఉంటాయి. చెట్టుకింద చేరుతూ అనుకున్నాడనంత్ — నేను చెప్పబోయే విషయం వింటే—నువ్వు ఒక్కసారి ట్రేన్స్ చేసేస్తావనూరాధా అని.

అనూరాధ అందంగా ఉండదు. అమ్మాయిలా ఉంటుందంతే.

'వో చిన్న కథకు ముగింపుకావాలి అనూరాధా' అన్నాడనంత్ చెట్టుకి జేరబడుతూ.

'నేనేమీ రచయిత్రినికాను—' అనేసిందనూరాధ.

'ఇది—కథకాదు—జీవితం—'

'జీవితాలకి ముగింపు—మృత్యువు. అది నా తరంకాదు. నేను డాక్టర్నికాను.'

ఇక సహించలేకపోయాడు అనంత్. కోతి పిలిస్తే చులకన చేస్తున్న అనూరాధ నతను క్షమించలేకపోయాడు.

'నేను నిన్ను ప్రేమిస్తున్నాను అనూరాధా,' అనేశాడనంత్ ఆవేశంగా.

(56వ పేజీ చూడండి)

తారాకు పెళ్లి చేస్తాడు కొడుకు శంకర్‌ని పెద్దజేసి డాక్టర్ చేస్తాడు రవి. విడిపోయిన తల్లిదండ్రుల్ని డాక్టర్ శంకర్ తిరిగి కలిపాడన్నది ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంది.

రాజా రఘునాథ్‌గా, రవిగా, ‘డాక్టర్ శంకర్’గా రాజకుమార్ మూడుపాత్రల్ని పోషించారు. కళాదేవిగా జయంతి, శంకర్ ప్రేమించిన రాధగా భారతి నటించారు.

ప్రసిద్ధ తెలుగు హాస్యనటుడు, దర్శకుడు అయిన శ్రీ పేకేటి శివరామ్ దర్శకత్వంలో తయారయిన ఈ కన్నడ చిత్రం ఇప్పుడు మైసూరు రాష్ట్రంలో విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నది.

—మోహన్ కుమార్ ●

---

అవీ...ఇవీ!

## శ్రీ గాడ్గిల్ అస్తమయం

ప్రఖ్యాత ఆర్థికవేత్త, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఆర్. గాడ్గిల్ మే 3వ తేదీ ఉదయం ఢిల్లీ నుంచి పూనా మీదుగా బొంబాయి వెళ్తూన్న ఫ్రాంటియర్ మెయిల్‌లో ప్రయాణం చేస్తూ మరణించారు.

*　　*　　*

విదిశా పట్టణములోని ప్రవాసాంధ్రులు విశాలాంధ్ర విజ్ఞాన సమితి అన్న పేరుతో ఒక సాంస్కృతిక సంఘమును ఈ మధ్యనే స్థాపించి, ఉగాది రోజున (27—3—71) ప్రారంభోత్సవము అతి సాంప్రదాయక పూర్వకంగా జరిపించారు. (బ. వి.) ●

---


## శ్రీ క్రాంతి సాహిత్య పదావళి (రిజిష్టరు)

19/1971

పెదపూడి (పోస్టు) తెనాలి (తాలూకా) గుంటూరు (జిల్లా)

## గెల్చుకోండి! రూ. 11,000 లు

ఆల్ కరెక్టు : రు. 6,000　　ప్రత్యేక బహుమతి . రు. 2,000

1, 2 తప్పులకు : రు. 2,500　　ఎక్కువ ఎంట్రీలు పంపిన మొదటి ముగ్గురికి 500

(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్యపు పోటీ) సాహిత్య పోటీ నెం. 2

ముగింపు తేదీ : 5—6—71. కీ సొల్యూషన్ : 10—6—71 (ఆంధ్రజ్యోతి డైలీలో)

ఎంట్రీ రుసుము . రు. 1.　　6 ఎంట్రీలు : రు. 5.

ప్రత్యేక బహుమతి రూ. 2,000లు 25-5-71 లోపల అందిన ఆల్‌కరెక్టు ఎంట్రీలకు మాత్రమే.

N. B.:— పోటీలో పాల్గొను ఏజెంట్లు ప్రతి ఒక్క ఎంట్రీకి రు 1—00 చొప్పున ప్రవేశ రుసుము చెల్లించవలెను.

ఆధారములు

1) మానవుడు అనుభవం, జ్ఞానం సంపాదిస్తున్న కొద్దీ —— కూడా సాగుతూనే ఉంటుంది. (సంఘగమనం / సంఘాభివృద్ధి)

2) సత్య మెప్పుడూ —— కోరుతుంది. (కష్టం / కఠినం)

3. —— తో ఆడవాళ్ళు జత కట్టడం కూడా ఒక ఆరాధనగా ఉండేది ఆ రోజుల్లో. (దేవతారాధన / విగ్రహారాధన)

4. మన భోజనంలో —— రూపంగా ఉండేవి అధికంగా వాడతాము (ఘన / ద్రవ)

5. అధికారంతో కూడుకొనిన ప్రతి —— హింసతోనే నిలబడి ఉంటుంది. (వర్గం / వ్యవస్థ)

6. —— ఎప్పుడునూ కామక్రోధాదులను వర్జించి పరమ శాంతులై యుండవలసిన వారే. (ఋషులు / సన్యాసు)

7. మనుష్యులు ఆరంభ దశలో జంతువులలాగా స్వేచ్ఛగా —— ఉండేవారు. (జీవిస్తూ / విహరిస్తూ)

నిబంధనలు:— 1. ఒకరు ఎన్ని ఎంట్రీలనైననూ పంపవచ్చును. ఎంట్రీలు తెల్ల కాగితముపై (వారు ఎంచుకొనిన పదము మాత్రము) వ్రాసి పంపవచ్చును. 2. మీ ఎంట్రీలతో ఎమ్. ఓ. రశీదు కాని క్రాసుచేయని ఐ. పి. ఓ. కాని, క్యాషువోచరు కాని జతపరచవలెను. 3. రచయిత(త్రి) వాడిన పదమే సరియైనది. 4. ఒకరికన్నా ఎక్కువమంది విజేతలున్నచో బహుమతులు మొత్తము సమానముగా పంచబడును. 5. మేనేజిమెంటు వారిదే తుది నిర్ణయము. తగాదాలు తెనాలి కోర్టులో పరిష్కరించుకోవాలి. 6. ముగింపు తేదీనికూడా ఎంట్రీలు పంపవచ్చును. 7. విజేతల లిస్టు తరువాత పదావళి ఎంట్రీల కొరకు 20 పైసల స్టాంపు అతికించిన స్వంత అడ్రసుగల కవరు పంపవలెను. ఎంట్రీలు, మనియార్డర్లు పైన అడ్రసుకు పంపవలెను.


---

## ప్రేమా పెసరట్టూ

(17 వ పేజీ తరువాయి)

‘నేను నిన్ను ప్రేమించడం లేదనంతే’ అంది అనూరాధ.

‘నేను—నిన్ను పెళ్లి చేసుకుంటాను—’ అన్నాడనంత్—బాధగా.

‘నేను నిన్ను పెళ్లి చేసుకోను—’ అంది అనూరాధ అవలీలగా.

‘ఎందుకని నన్ను ప్రేమించవు? ఎందుకని నన్ను పెళ్లి చేసుకోవు?’ ఆటలో అబ్బాయిలా రెట్టించాడనంత్.

‘ఎందుకని నిన్ను ప్రేమించాలి?...’

‘ప్లీజ్. ఆ పాయింట్‌కి సమాధానం చెప్పాలి—నేనందంగా ఉంటాను—’

‘మగవాడికి అందం అనవసరం. అదేమీ క్వాలిఫికేషన్ కాదు.’

‘నేను మంచివాణ్ణి ... నన్ను అపర్ణ కూడా ప్రేమించింది.’

‘అయితే అపర్ణనే పెళ్లి చేసుకో.’

‘అపర్ణ బెంగాలీ.’

‘మతాంతర వివాహం చేసుకో...మతాంతరమో లేక...అదేదో అంతరమో...’

‘నిజం చెప్పు అనూరాధా ... సీరియస్‌గా అడుగుతున్నాను. నన్ను పెళ్లి చేసుకోవూ?’

‘సీరియస్‌గా నిజం చెప్తున్నాను. నిన్ను పెళ్లి చేసుకోను.’

‘కారణం?’ అనంత్ గొంతులోకి దుఃఖం వచ్చేసింది.

‘నాకు ప్రేమా పెళ్లి కంటె చదువు ముఖ్యం. పెళ్లికిప్పుడే తొందరలేదు. అదీకాక—అందమైన మగవాళ్ళంటే నా కసహ్యం.’

‘కాదు — జెలసీ.’ అన్నాడు కసిగా అనంత్.

‘ఏదో ఒకటి అనుకో. ఇక నాకు పనుంది. ఇంటికిపోయి అల్లం జీలకర్ర పెసరట్లు తిని హాయిగా చదువుకోవాలి. ప్రేమ కబుర్ల కంటె పెసరట్లు ఎంతో రుచిగా వుంటాయి. గుడ్ బై.’ అనేసి వెళ్ళిపోయింది.

ఆంధ్రా యూనివర్సిటీలో - అనూరాధకి—అనంత్ అందం కంటె—అల్లం జీలకర్ర పెసరట్లే ఎంతో యిష్టమన్న అతి చేదు నిజం— అతి తక్కువ మందికి మాత్రమే తెలుసు — (అనంతకీ, అనూరాధకీ, నాకూ.) ●

---

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.